మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు



అల్వాల్: మహాత్మా బసవేశ్వర జయంతి వేడుకలు అల్వాల్ శ్రీనివాసనగర్ కాలనీలో వీరశైవ లింగాయత్, లింగబలిజ సమాజం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చీఫ్ అడ్వైజర్స్ మృత్యుంజయ, శివప్రసాద్, శోభన్‌బాబు, అధ్యక్షులు భుజంగం, ప్రధాన కార్యదర్శి వీరేశం, ఉపాధ్యక్షులు కరుణాకర్, శ్రీకాంత్, నాగేశ్వర్, కోశాధికారి కుమారస్వామి, మంజుల, శారద, శాంత, చంద్రిక తదితరులు ఉన్నారు.

జైల్ ఉత్పత్తులపై ప్రశంస

కుషాయిగూడ: చర్లపల్లి కేంద్ర కారాగారాన్ని శుక్రవారం ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారుల బృందం సందర్శించింది. తెలంగాణ జైళ్లశాఖ జైళ్లలో అమలు చేస్తున్న సంస్కరణలను తెలుసుకున్నారు. జైల్‌లోని ఆస్పత్రి, ఖైదీల బ్యారక్‌లు, వంటగది, జైల్ ఉత్పత్తులను పరిశీలించారు. ఖైదీలు జైల్‌లో తయారు ఉత్పత్తులను పరిశీలించిన వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారులు శ్రద్ధా శుక్లా, కిరణ్మయి కొప్పిశెట్టి, నారాయణ్ అమిత్ మాలెంపాటి, వికాస్ మహతో, ఉమాశంకర్ ప్రసాద్, మయాంక్ సింగ్, యువరాజ్‌తో పాటు డాక్టర్ పి.శ్రీనివాసులు, జైల్ పర్యవేక్షణాధికారి సంతోష్‌కుమార్ రాయ్ పాల్గొన్నారు.

ప్రతీ ఇంటి సంక్షేమం, ప్రగతికి పాటుపడతా..



ఎన్నికల ప్రచారంలో తన గుర్తును చూపిస్తున్న వైష్ణవీ ప్రసాద్

నాగోలు: పార్లమెంట్ ఎన్నికల్లో తనను మల్కాజిగిరి ఎంపీగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని స్వతంత్ర అభ్యర్థి పెండ్యాల శేషసాయి వరప్రసాద్ (వైష్ణవీ ప్రసాద్) అన్నారు. శుక్రవారం ఆయన ఎల్‌బీనగర్ నియోజకవర్గం పరిధిలోని వనస్థలిపురం, బీఎన్‌రెడ్డినగర్, నాగోలు, హయత్‌నగర్, ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని చిలుకానగర్, కల్యాణ్‌పురి, రామంతాపూర్ తో పాటు మేడ్చల్, కూకట్‌పల్లి, కంటోన్మెంట్ నియోజకవర్గాల పరిధిలోని వివిధ కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైష్ణవీ ప్రసాద్ మాట్లాడుతూ, తనను మల్కాజిగిరి ఎంపీగా గెలిపిస్తే నియోజకవర్గం పరిధిలో రైల్వే క్రాసింగ్ సమస్యలు, కంటోన్మెంట్‌లోని రోడ్ల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. నాయకులు శ్రీనివాస్, గంగాధర్, మూర్తి, శ్రీవాత్సవ, సుబ్రహ్మణ్యం, రాజేశ్వరరావు, ప్రబల విశ్వనాథం, కైలాస్, రజిని, సువర్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు కష్టాలు



బోడుప్పల్: కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు కరెంట్, తాగునీటితో పాటు అన్ని కష్టాలు పడుతున్నారని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి బోడుప్పల్ అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పట్ల 100 రోజుల్లో ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని, కేసీఆర్ మరలా ముఖ్యమంత్రి అవుతారన్నారు. మేయర్ సామల బుచ్చిరెడ్డి, పార్టీ అధ్యక్షులు మంద సంజీవ్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవిగౌడ్, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

ఈటల గెలుపు కోసం కృషి చేద్దాం



బోడుప్పల్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్



యాప్రాల్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ మహిళా మోర్చా నాయకురాళ్లు



ఈటల రాజేందర్‌కు మద్దతు తెలుపుతున్న కాలనీవాసులు

బోడుప్పల్: బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కోసం కృషి చేద్దామని బోడుప్పల్ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ అన్నారు. 15వ డివిజన్ పరిధిలో శుక్రవారం నుక్కల సాయి నరేందర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రవేశపెట్టిన సంస్కరణలు, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాజేందర్‌ను గెలిపిద్దామన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తుప్పత్ ఆనంద్ తదితరులున్నారు.

యాప్రాల్‌లో బీజేపీ ప్రచారం

అల్వాల్: మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని కోరుతూ బీజేపీ నాయకులు, మహిళా మోర్చా నాయకురాళ్లు శుక్రవారం యాప్రాల్‌లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకురాళ్లు ధనలక్ష్మీ, పల్లవి, విజయలక్ష్మీ, వాణి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈటలకు మద్దతు

అల్వాల్: అల్వాల్‌కు చెందిన రుక్మిణిఎన్‌క్లేవ్, సాయిసూర్య ఎన్‌క్లేవ్ కాలనీవాసులు మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు మద్దతు ప్రకటించారు. నారాయణరెడ్డి, వి.శ్రీకాంత్, జె.ఎస్.యాదవ్, వెంకటేష్, ఆనంద్, పాండురంగం, విఠల్, లలిత్, శుక్ల, స్థానిక బీజేపీ నాయకులు మల్లికార్జున్‌గౌడ్, రాజిరెడ్డి, ఉదయ్, గణేష్, కరుణశ్రీ, సుజాత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్

ఈటల గెలుపు ఖాయం

మల్కాజిగిరి: మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో ఈటల రాజేందర్ గెలుపు ఖాయమని కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. వెస్ట్ కృష్ణానగర్, బలరాంనగర్ ప్రాంతాల్లో ఈటలకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. నాయకులు నర్సింహగౌడ్, డీఎస్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. మల్కాజిగిరి వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షుడు ఆలూరె ఈశ్వర ప్రసాద్ ఈటల రాజేందర్‌కు మద్దతు పలికారు. 3 వేల లింగాయత్ కుటుంబాలు ఉన్నాయని వారంతా బీజేపీని బలపరుస్తున్నామన్నారు.

బీజేపీలోకి పలువురు మహిళలు

మల్లాపూర్: మల్లాపూర్ గుల్మోర్ గార్డెన్ ఫేస్-1 అసోసియేషన్‌కు చెందిన పలువురు మహిళలు రాష్ట్ర మహిళా మోర్చా మాజీ ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు బోదాసు మాధవి ఆధ్వర్యంలో శుక్రవారం ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. బీజేపీ నేతలు గూడూరు శైలేష్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రమౌళి, నరేందర్ రెడ్డి, ముత్యంరెడ్డి, నరేష్, నిర్మల, సబిత తదితరులు పాల్గొన్నారు.

మోదీ హ్యాట్రిక్ విజయం ఖాయం

మల్లాపూర్: గుల్మోర్ గార్డెన్ అపార్ట్‌మెంట్ వాసులతో ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున శుక్రవారం సమావేశం అయ్యారు. ఈటల రాజేందర్‌ను గెలిపించాలని కోరారు. బీజేపీ మల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ముత్యంరెడ్డి, దోడ్డి యాదగిరి, రమణ నాయక్, పవన్, లక్ష్మారెడ్డి, మాధవి,నిర్మల, సబిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.



ఈటలకు మద్దతు పలుకుతున్న ఆలూరె ఈశ్వర ప్రసాద్



బీజేపీలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి



గుల్మోర్ గార్డెన్ అపార్ట్‌మెంట్‌వాసులతో మాట్లాడుతున్న ఈటల జమున

అంతా సిద్ధం

- ప్రశాంతంగా ఓటింగ్‌కు ఏర్పాట్లు
- సమస్యాత్మక కేంద్రాలపై దృష్టి
- కేంద్రాల్లో మౌలిక వసతులు



ఓటరు నమోదు అధికారి ఆంజనేయులు

ఉప్పల్: ఓటింగ్ శాతం పెంచడంతో పాటు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు ఉప్పల్ నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి ఆంజనేయులు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో 420 పోలింగ్ కేంద్రాలున్నాయని, అందులో దాదాపు 22 వరకు సమస్యాత్మక కేంద్రాలున్నట్లు గుర్తించామన్నారు. ఈ కేంద్రాల్లో లోపల, బయట కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎండా కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఓటేసే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

మహిళా పోలింగ్ కేంద్రాలు

ఉప్పల్ నియోజకవర్గం పరిధిలో ఐదు మహిళా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హబ్సిగూడ జిల్లా పరిషత్ పాఠశాల, కాప్రా తహసీల్దార్ కార్యాలయం, హెచ్‌బీకాలనీ వార్డు కార్యాలయంలో, ఇందిరా హైస్కూల్ నాచారం, ఉప్పల్ అటవీ శాఖ కార్యాలయంలో మహిళా పీఎస్‌లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వికలాంగులకు సైతం చిలుకానగర్ ప్రభుత్వ పాఠశాలలో కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు.

యువ ఓటర్ల కోసం..

ఐదు మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆంజేయులు తెలిపారు. యువ ఓటర్లను ఆకర్షించడానికి, ఓటింగ్‌పై అవగాహన కల్పించడానికి నాచారం బాబానగర్ సెయింట్ యాంజిల్ స్కూల్‌లో యువకుల పోలింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారి తెలిపారు. కేంద్రంలో అందరూ యువకులే ఉంటారని తెలిపారు.

అన్ని చోట్ల మౌలిక వసతులు

ప్రతి పోలింగ్ కేంద్రంలో అన్ని రకాల మౌలిక వసతులను కల్పించినట్లు ఆంజనేయులు తెలిపారు. తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్ ఏర్పాటు చేశాం. ఎండాకాలంలో వరుసలో నిలబడ్డ వారు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. వృద్ధులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, ప్రతి కేంద్రం వద్ద ఇద్దరు సహాయకులు వీల్‌చైర్‌తో అందుబాటులో ఉంటారన్నారు.

అతి తక్కువ ఓటింగ్ కేంద్రాలు 202

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో అతి తక్కువ ఓటింగ్ నమోదయ్యే 202 కేంద్రాలున్నట్లు, వాటి పరిధిలో ఓటింగ్ సరళి పెంచడానికి ఈసారి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. స్వీప్ అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా అతి తక్కువ ఓటింగ్ శాతం ఉన్న పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్..

పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న వారు 3,042 మంది ఉన్నారు. అందులో 208 మంది ఇతర జిల్లాల వారు ఉండగా అందులో 2,476 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకున్నట్లు తెలిపారు. 85 సంవత్సరాల వయస్సు దాటిన వారు దాదాపు 97 మంది ఇంటి నుంచే ఓటు వేయడానికి దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 94 మంది ఓటు వినియోగించుకున్నట్లు తెలిపారు.

రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి



నాచారంలో మహా పాదయాత్రలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్



గౌతంనగర్‌లో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్



హెచ్‌బీకాలనీలో రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్

మల్లాపూర్: లోకసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కోరారు. నాచారం డివిజన్‌లో రాగిడికి మద్దతుగా నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం నాచారం చౌరస్తా నుంచి శాంతి గార్డెన్స్ వరకు మహా పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. రాగిడి లక్ష్మారెడ్డిని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ కార్పొరేటర్ల ప్రచారం

అల్వాల్/గౌతంనగర్: అల్వాల్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం ప్రచారం నిర్వహించారు. హరిజన బస్తీలోని అమ్మార్ మసీద్, రెహ్మానియా మసీదుల వద్ద కార్పొరేటర్ కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేశారు. రెహ్మత్‌ఖాన్, సయ్యద్ ఆరిఫ్, సాజిద్, ఆరిఫ్‌బేగ్, మల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.

గౌతంనగర్‌లో..

మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ప్రచారం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని ఇందిరానెహ్రూనగర్‌లోని అబుబకర్ మసీద్, మిర్జాల్‌గూడలోని ఖుతుబ్‌షాహి మసీద్‌ల వద్ద ఆమె రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

ప్రజాధరణే గెలిపిస్తుంది

కుషాయిగూడ: బీఆర్ఎస్‌కు లభిస్తున్న ప్రజాధరణే ఎంపీగా గెలిపిస్తుందని బీఆర్ఎస్ మల్కాజిగిరి లోక్‌సభ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డితో కలిసి శుక్రవారం మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజయ్య, బీఆర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్‌రెడ్డి, బోదాను రవి, నవీన్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. సేవ చేస్తా



మల్లాపూర్‌లో ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మల్లాపూర్: ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ డివిజన్‌లో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మహా పాదయాత్ర చేస్తూ ప్రచారం చేపట్టారు. తనను ఈ ఎన్నికల్లో ఆశీర్వదిస్తే ప్రజలకు సేవ చేస్తానన్నారు. కాంగ్రెస్, బీజేపీ మాటలను ప్రజలు నమ్మలేరని, ఈ ఎన్నికల్లో వారికి డిపాజిట్లు దక్కవని పేర్కొన్నారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని కాపాడేందుకు కాంగ్రెస్‌ను గెలిపిద్దాం..



బోడుప్పల్‌లో ప్రచారంలో మహమ్మద్ ముజీబుద్దీన్



బోడుప్పల్, పీర్జాదిగూడలో ర్యాలీలో సీపీఐ నేతలు



వెంకట్‌రెడ్డి కాలనీలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న లోకేష్



గౌతంనగర్‌లో మైనంపల్లి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న రమణారెడ్డి

బోడుప్పల్: దేశాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దామని టీపీసీసీ రాష్ట్ర మైనార్టీ కో ఆర్డినేటర్, హజ్ కమిటీ తెలంగాణ రాష్ట్ర మెంబర్ మహమ్మద్ ముజీబుద్దీన్ అన్నారు. బోడుప్పల్ నగర పాలక సంస్థ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నేతల ఆధ్వర్యంలో శుక్రవారం మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి కోసం నిర్వహించిన ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. మైనార్టీ నాయకులు ఎండీ మజహర్, ఎండీ అక్బర్, సయ్యద్ అజీఘర్, పి.ఇస్మల్, ఎండీ ఉస్మాన్, ఎండీ గౌస్, సయ్యద్ యూసఫ్ పాల్గొన్నారు.

మతోన్మాదాన్ని ప్రోత్సహించే బీజేపీని ఓడిద్దాం

బోడుప్పల్: మతోన్మాదాన్ని ప్రోత్సహించే బీజేపీ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడిద్దామని సీపీఐ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డిని బలపరుస్తూ బోడుప్పల్, పీర్జాదిగూడలో శుక్రవారం నిర్వహించిన బైక్, ఆటో ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో జె.లక్ష్మి, పుట్ట లక్ష్మణ్, వీబీ బాలరాజ్, దండు రమేష్, మాధవి, మహాలక్ష్మి పాల్గొన్నారు.

14వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం

బోడుప్పల్: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ 14వ డివిజన్ వెంకట్‌రెడ్డి కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పడతం లోకేష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ, గోడకు స్టిక్కర్లను అంటించారు. తోటకూర రవీందర్ యాదవ్, రాజు, అశోక్, ఎల్లయ్య, చెన్నకేశవ, ప్రేమ్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

గౌతంనగర్: ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. గౌతంనగర్ డివిజన్ అన్నపూర్ణ సొసైటీకి చెందిన బీఆర్ఎస్ నేత, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు తెలంగాణ ప్రాంతం స్థానిక మండలి కమిటీ సభ్యులు రమణారెడ్డి శుక్రవారం తన అనుచరులతో భారీ ఎత్తున మైనంపల్లి హన్మంతరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి రమణారెడ్డిని మైనంపల్లి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో శ్రీనివాసచారి, ఉగ్రమ్‌తో పాటు సుమారు 50 మంది బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. కార్యక్రమంలో మల్కాజిగిరి బీ-బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, సత్యనారాయణ, రాంచందర్, నాగరాజు, కొమురయ్య, ఫరీద్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

గౌతంనగర్: మతోన్మాద బీజేపీని ఓడించి ఇండియా కూటమి మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. గౌతంనగర్ డివిజన్ జేఎల్ఎస్ నగర్‌లో కాంగ్రెస్, సీపీఐ నాయకుల కార్నర్ మీటింగ్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ.. జేఎల్ఎస్‌నగర్‌లో ఇండ్ల బాధితులకు అండగా ఉంటానని, సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కొండ సురేఖలతో చర్చించి అందరికీ ఇంటి హక్కులు, పట్టాలు వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.బాలమల్లేష్, జిల్లా కార్యదర్శి డిజి.సాయిలుగౌడ్, కాంగ్రెస్, సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలోచించి ఓటు వేయండి

మల్కాజిగిరి: పార్లమెంట్ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి సూచించారు. మల్కాజిగిరిలో జరిగిన ముస్లింల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పది సంవత్సరాల తర్వాత ప్రజా సంక్షేమ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత వైఎస్సాదే అన్నారు. ఏఐసీసీ మాజీ కో ఆర్డినేటర్ బి.సురేష్‌యాదవ్‌తో పాటు నవీన్, మున్నా, మన్సూర్ తదితరులు ప్రచారం నిర్వహించారు.



గౌతంనగర్ జేఎల్ఎస్‌నగర్‌లో మైనంపల్లి హన్మంతరావు, కాంగ్రెస్, సీపీఐ నాయకులు



మల్కాజిగిరిలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



మల్కాజిగిరిలో కరప్రతాలు పంపిణీ చేస్తున్న సురేష్‌యాదవ్

పీర్జాదిగూడలో గడపగడపకూ బీఆర్ఎస్



మేడిపల్లి: మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా పీర్జాదిగూడలో ఎన్నికల ప్రచారంలో కార్పొరేషన్ 16వ డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకుడు బండి సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, పార్టీ నగర అధ్యక్షుడు బండారి రవీందర్ ప్రచారంలో పాల్గొన్నారు. పలువురు నాయకులు, కార్యకర్తలు, కాలనీలవాసులు తదితరులు పాల్గొన్నారు.